MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 07-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# మోగింది నగారా!




2లో

- నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్
- 14న ఫలితాలు.. అమల్లోకి వచ్చిన కోడ్
- ఎన్నికల అధికారి కర్ణన్, సీపీ సజ్జనార్ వెల్లడి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి 19 నోడల్ ఆఫీసర్లు పనిచేయనున్నారు.
- సెక్టార్ ఆఫీసర్స్ 55, పోలింగ్ పర్సనల్ 2400 మంది
- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ 600, ఏపీవోలు 600, ఇతర పీవోలు 1200 మంది
- కంట్రోల్ యూనిట్స్ 826, బ్యాలెట్ యూనిట్స్ 1494, వీవీప్యాట్స్ 837

## ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి: పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

మాస్టర్ ట్రైనర్ లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ,

ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన




2లో

## పేదల భూముల్ని లాక్కుంటే ఊరుకోం..

- ఇష్టారీతిగా మారుస్తూ రైతుల పొట్ట కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం..
- న్యాయం కోసం వెళ్తున్న రైతులను అరెస్ట్ చేస్తారా.?
- స్వలాభం కోసం వారిని ఇబ్బంది పెడితే సహించం..
- ట్రిపుల్ ఆర్ బాధిత రైతులకు అండగా ఉంటం.
- వికారాబాద్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.
- నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ తో రైతులను పరామర్శ

7లో






## ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి: పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా,:** ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జిల్లాలోని సబ్ కలెక్టర్ , ఆర్డీవోలు, జడ్పీ టీసీ ఆర్ ఓలు , ఎంపిటిసి ఆర్ ఓ లు , క్లస్టర్ అధికారులు ,డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు, ఎంపీఓల కు ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడారు ు ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సమర్ధవంతంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా, పూర్తి పారదర్శకంగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రెండో విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో, జడ్పిటిసి సభ్యుల నామినేషన్ల స్వీకరణ జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నుండి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరణ స్కూటీని,విత్ డ్రా, గుర్తుల కేటాయింపు ప్రక్రియ తో పాటు ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్ర్కూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, సమయ పాలనను పక్కాగా పాటించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు.

# మోగింది నగారా!

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఉప ఎన్నిక ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ తెలిపారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటరు జాబితా సవరణను విజయవంతంగా నిర్వహించామని, అన్ని పార్టీలకు చెందిన ప్రతినిధుల అభ్యంతరాలను, సలహాలను పరిగణనలోకి తీసుకుని గత నెల 30న నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను విడుదల చేశామని తెలిపారు. జూబీహిల్స్ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్, సీపీ సజ్జనార్‌తో కలిసి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 3 లక్షల 98వేల 982 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నట్లు ఇది వరకే ప్రకటించినా, ఇంకా కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించినందున ఈ నియోజకవర్గం ఓటర్ల సంఖ్య నాలుగు లక్షల పైచిలుకు ఉంటుందని కమిషనర్ వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లను కూడా ర్యాండమైజేషన్ చేసి 407కు పెంచినట్లు వివరించారు. సుమారు 139 లొకేషన్లలో ఈ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ జారీ కావడంతో వెంటనే హైదరాబాద్ రెవెన్యూ జిల్లా పరిధిలో ఎన్నికల కోడ్ ఆమల్లోకి వచ్చిందని కర్ణన్ తెలిపారు.

### 1950కి కాల్ చేసి..

నియోజవకర్గంలోని వివిధ పార్టీలు ఏర్పాటు చేసిన రకరకాల ప్రచార సామగ్రిని తొలగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వీ కర్ణన్ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో బూత్ లెవల్‌లో పోలింగ్ ఏజెంట్లను నియమించినట్లు వివరించారు. ఈ ఎన్నికలకు 600 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లను మరో 600 మందిని అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. గత నెలాఖరులో జారీ చేసిన నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాలో ప్రతి ఓటరు తమ వివరాలను వెరిఫై కోసం 1950కి కాల్ చేసి చెక్ చేసుకోవచ్చని వెల్లడించారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల గురించి తెలుసుకునేందుకు నో యువర్ క్యాండీడెట్‌ను కూడా అందుబాటులోకి రానున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే వారెంతటి వారైన చట్టపరమైన కేసులు తప్పవని కర్ణన్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికలో ఎపిక్ కార్డుతో పాటు భారత ఎన్నికల సంఘం ఆమోదించిన మరో 12 రకాల ఐడెంటిటీ పత్రాలతో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చునని సూచించారు. దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లోని అసెంబ్లీ ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఈవీఎంలపై అభ్యర్థి కలర్ ఫొటోను ఓటర్‌కు కనిపించేలా ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అభ్యర్థి కలర్ ఫొటో ఏర్పాటు చేయాలన్న నిబంధన ఈ ఉప ఎన్నికకు కూడా వర్తిస్తుందని తెలిపారు. సోమవారం నుంచే హైదరాబాద్ జిల్లా పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. హైదారాబాద్ జాయింట్ సీపీ ఇక్బాల్, జీహెచ్ఎంసీ ఏఎస్పీ ఆధ్వర్యంలో సెక్టార్ల వారీగా తనిఖీలు నిర్వహిస్తారు. ఫ్లయింగ్ స్కాడ్స్ 9, స్టాటిక్ సర్వైలెన్స్ 9, వీడియో సర్వైలెన్స్ రెండు, అకౌంటింగ్ టీమ్స్ నాలుగు, నిరంతరం 1950 కంట్రోల్ రూం పర్యవేక్షణ చేయనున్నారు.

### ఎన్నికల నిర్వహణలో ముఖ్య అధికారులు

–జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ జరగనున్నది. ఆర్వోగా సికింద్రాబాద్ ఆర్డీఓ శ్రీ సాయి రాం, ఈఆర్వో/ఏఆర్వోగా జీఆర్ రెడ్డి (సర్కిల్–19 డీసీ), ఏఆర్వోగా సయ్యద్ యాహియా కమల్, ఏసీపీ ప్రసిద్ధ, ఏఎంసీ బాలరాజ్, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, మహ్మద్ అజారుద్దీన్‌లు ఎన్నికల నిర్వహణలో కీలకంగా వ్యవహరించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు హైదరాబాద్ పోలీసులు సంసిద్ధంగా ఉన్నట్లు నగర సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సంఘ విద్రోహక శక్తులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు వివరించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నియమ, నిబంధనలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ముఖ్యంగా మద్యం, నగదు పంపకాలపై ఉక్కపాదం మోపనున్నట్లు వెల్లడించారు. లైసెన్స్‌డ్ కలిగిన వారందరూ తమ ఆయుధాలను వెంటనే డిపాజిట్ చేయాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్‌తో పాటు ప్రచారంలో భాగంగా నిర్వహించనున్న సభలు, సమావేశాలపై పూర్తి స్థాయిలో ఫోకస్ చేయనున్నట్లు, ప్రతి కార్యక్రమాన్ని వీడియో రికార్డింగ్ చేయనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఎంసీసీ ఉల్లంఘన జరిగిన, సమస్యాత్మకంగా అనిపించిన వెంటనే డయల్ 100కి గానీ, 112 గానీ కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సీపీ సజ్జనార్ ప్రజలను ఈ సందర్భంగా సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఏర్పాట్లలో వేగం పెంచాలని.. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ఆదేశించారు. సోమవారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని సందర్శించి ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు.

# విద్యుదాఘాతంతో బాలిక మృతి

### గృహ ప్రవేశ వేడుకల్లో విషాదం

వెంగళరావునగర్, అక్టోబర్ 6: ఆనందోత్సహాలతో జరిగే వేడుగల్లో విషాదం ఆలముకుంది. గృహ ప్రవేశ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఇంటి డెకరేషన్ లైట్ల విద్యుత్తు తీగలు తాకి ఏడేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. పోలీసుల కథనం ప్రకారం.. సనత్ నగర్ ఉదయ్ నగర్‌లో ప్రైవేట్ ఉద్యోగి కాసబోయిన శ్రీరాములు తమ కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆదివారం సుభాష్ నగర్‌లో నివాసం ఉండే తమ బంధువు వెంకటస్వామి గృహ ప్రవేశ వేడుకకు శ్రీరాములు తన భార్య మానస, కుమార్తెలు మేఘన(8), ప్రణవి(7)తో కలిసి వెళ్లారు.

అదే రోజు రాత్రి 8 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫంక్షన్‌లో భోజనం చేయడానికి వెళ్లారు. ఆ సమయంలో ముగ్గురు పిల్లలు టెర్రస్‌పై ఆడుకోసాగారు. ప్రమాదవశాత్తు ఇంటి విద్యుత్ డెకరేషన్ లైట్ల విద్యుత్తు తీగల జాయింట్‌ను తాకి బాలిక ప్రణవి స్పృహ కోల్పోయి పడిపోయింది. దీంతో సనత్‌నగర్‌లోని ప్రైవేట్ దవాఖానాకు తరలించగా..



అప్పటికే పాప మృతి చందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన ఆయుష్ కరాటే అకాడమీ విద్యార్థులు

**దేవరకొండ, టౌన్ అక్టోబర్ 06 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండలోని అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఘన విజయాన్ని సాధించింది. ఈ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు తమ ప్రతిభ, క్రమశిక్షణ, మరియు కష్టపాటుతో ప్రపంచ రికార్డు సృష్టించి భారతదేశానికి గౌరవం తీసుకువచ్చారు. ఈ గిన్నిస్ ప్రోగ్రామ్ వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,మాస్టర్ బాల మురుగన్ సమన్వయంతో చెన్నైలోని ఎస్ ఐ వి ఈ టీ కాలేజీ లో జరిగింది. ఈ వేడుకకు గిన్నిస్ అధికార ప్రతినిధి శ్రీ రిషి నాథ్ ముఖ్య అతిథిగా హాజరై, ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ మాస్టర్ టీ. చైతన్య కు గిన్నిస్ మెడల్ మరియు సర్టిఫికేట్అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ కె ఎస్ వినోద్ సర్వాగ్(డిస్ట్రిక్ట్ గవర్నర్ 2025%-%2026) మరియు ఎస్.ఎస్. సరవణన్ (ఇమిడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్) ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. మాస్టర్ టీ. చైతన్య శిక్షణలో విద్యార్థులు పున్న శ్రీజన్, మాకం అఖిల్, తుటిక జయ సాయి కార్తిక్ లు తమ అంకితభావం, క్రమశిక్షణ మరియు నిరంతర శ్రమతో ఈ గిన్నిస్ రికార్డు సాధించారు. వారి తల్లిదండ్రులు పున్న కిరణ్ కుమార్ పున్న నాగ



భవాని, తుటిక కుమార్ తుటిక సిరి, మాకం రాజు మాకం జ్యోతి తమ పిల్లలు ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందం వ్యక్తపరిచి, మాస్టర్ చైతన్య కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా గౌరవనీయ స్థానం సంపాదించింది. ఈ ఘనత ద్వారా అనేకమంది విద్యార్థులు ప్రేరణ పొందుతున్నారు. మాస్టర్ టీ. చైతన్య కి మరియు గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులకు పలువురు ప్రముఖులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

# మీరు ఇచ్చే రక్తం పిల్లల ప్రాణాలు కాపాడుతుంది

**శ్రీ జయవిలాసిని డెవలపర్స్ & కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా" కుంచెపు రాంబాబు**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** శ్రీ జయవిలాసిని డెవలపర్స్ అండ్ కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా కుంచెపు రాంబాబు 43వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బైపాస్ రోడ్డ శ్రీ జయవిలాసిని డెవలర్స్ ఆఫీస్ లో తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు తలసేమియా ఒక వంశపారంపర్య రక్త రుగ్మత దీనికి కారణం హీమోగ్లోబిన్ ఉత్పత్తిని ప్రభావితం చేసే జన్యు లోపాలు (తప్పు జన్యువులు) తల్లిదండ్రులకు ఉండే ఈ జన్యువుల ద్వారా పిల్లలకు సంక్రమించి శరీరం తగినంత హిమోగ్లోబిన్ను ఉత్పత్తి చేయలేకపోవడం . ఎర్ర రక్త కణాలు దెబ్బతింటాయి ఫలితంగా రక్తహీనత వస్తుంది . తలసేమియా మేజర్ ఉన్నవారికి క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరం ఎందుకంటే వారి శరీరం చాలా తక్కువ మొత్తంలో హిమోగ్లోబిన్ను ఉత్పత్తి చేస్తుంది క్రమం తప్పకుండా రక్తమార్పిడి



చేయించుకునే వ్యక్తులు ఐరన్ ఓవర్లోడ్ అని పిలువబడే సమస్యకు గురయ్యే ప్రమాదం ఉందని కావున మీరు ఇచ్చే రక్తం పిల్లల ప్రాణాలు కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా భాయ్ భాగం శీను దోబ్బల సురేష్ టీవీ రాజు జహీర్ భాయ్ చేన్ను కొండయ్య ఆకుమయ్య ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు .

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునికి మాతృవియోగం.

**నివాళులర్పించిన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.**



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 06(క్రైమ్ మిర్రర్):** సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాతృవియోగం పొందారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గాలయ్య తల్లి శంకరమ్మ గత కొంతకాలంగాఅనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు శంకరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాలయ్యను ఓదార్చారు. వారి వెంట ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, చిలివేరు అంజయ్య, నాయకులు పొట్ట శంకరయ్య, పల్లె మల్లారెడ్డి,వీరమల్ల యాదయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, శనగల నరేష్, సింగపంగ రమేష్, రుద్ర భాస్కర్ తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తి 02 రోజుల జైలు శిక్షలి

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ అక్టోబర్ 7 న్యూస్ :** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ &. రాజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో డ్రంక్ & డ్రైవ్ లో దొరికిన 11 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ గారి ముందు హాజరుపరుచగా 10 గురికి 20,000/- రూపాయల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న వ్యక్తి రెండవసారి పట్టుబడగా 02 రోజుల జైలు శిక్షలి విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.






## సిపిఎం జనరల్ బాడీ సమావేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో సిపిఎం పనిచేస్తుంది అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నీతి, నిజాయితీగా పనిచేసే వాళ్ళను స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపరచాలని, డబ్బు, మద్యం ప్రలోభాలకు గురికాకుండా అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే యోచన ను సిపిఎం స్వాగతిస్తుందని అన్నారు .ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగ హక్కులను హరిస్తున్న బిజెపిని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించాలని కోరారు. బొబ్బిలి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మండల నాయకులు పాముల గుళ్ళ అచ్చాలు, ఐతరాజు నర్సింహా ,కత్తుల లింగస్వామి ,నెలికంటి నరసింహా ,గుడిసె లక్ష్మీనారాయణ ,మెట్టు నరసింహ, పంది నరేష్, కోనేటి రాములు, కల్లూరి కుమారస్వామి, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, ఉయ్యాల సత్తయ్య,నాతి వెంకట్రామయ్య, బూరుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటి నర్సాపూర్ లో కొత్త ఇండియన్ బ్యాంకు శాఖ ప్రారంభం

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 06:** నర్సాపూర్ లోని బివిఆర్ఐటి కళాశాల నందు ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ నూతన కార్యాలయమును ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రనీష్ కుమార్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె వి విష్ణు రాజు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఏటీఎం సేవలు కూడా ప్రారంభం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ పి ఎస్ ఎస్ సుధాకర్ రావు , బ్యాంకు మేనేజర్ వై వినయ్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. జోనల్ మేనేజర్ సుధాకర్ రావు గారు మాట్లాడుతూ.. నర్సాపూర్ టౌన్ రూరల్ ఏరియా ప్రజలు అందరు అగ్రి లోన్, గోల్డ్ లోన్ హోమ్ లోన్ అన్నీ బ్యాంక్ సేవలు పొందవచ్చని ఈ బ్యాంక్ కేవలం ఇంజనీరింగ్ కలశాలకు మాత్రమే కాదు ప్రజలు అందరు అన్నీ బ్యాంక్ లోన్లు పొందవచ్చని తెలిపారు. ప్రజలు అందరు ఇండియన్ బ్యాంకు సేవలు పొందాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, రాజశేఖర్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ , కృష్ణమోహన్, కాంతారావు కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ శ్రీ బాపిరాజు, సురేష్, ఏటల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.






## ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆందోళన నేపథ్యంలో పలువురి తంగెళ్లపల్లి వాసుల ముందస్తు అరెస్టు...!

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టిపీడిస్తుందని, రైతుల పక్షాన నిలబడవలసిన ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని తంగేళ్లపల్లి నాయకులు, రైతులు తీవ్రంగా మండిపడ్డారు, త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆందోళన నేపథ్యం లో తంగేళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి బలరాజ్, ప్రవీణ్, రవిందర్ రెడ్డి, సకలీ జంగయ్య లను అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న పేద రైతుల పొట్టను కొట్టేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని, కనీసం నిరసన తెలిపే స్వచ్ఛను కూడా ఇవ్వకుండా అరెస్టులతో బెదిరింపులకు దిగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ ఏ ఆందోళన చేసిన ముందస్తుగానే అరెస్టులను చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాడుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు మేలు చేసే విధంగా ఆలోచించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## రాజేష్ పటేల్ మాతృమూర్తి జయదేవి దశదినకర్మ కార్యక్రమం లో పాల్గొన్న పలువురు నాయకులు

- నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** కొందుర్గుమండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాతృమూర్తి కీర్తిశేషులు పటేల్ జయదేవి దశదినకర్మకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజీరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్య నారాయణ, జిల్లెల వెంకట్ రెడ్డి. కొందుర్గు బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, బోడంపాటి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్లు నాయకులు యుగేందర్,జగదీశ్వర్ గౌడ్,గోపాల్ నాయక్, మానయ్య ,యదగిరి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## బీజేపీ సన్నాహక సమావేశం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యములో సన్నాహక సమావేశం నిర్వహించారు..ప్రతి గ్రామములో బరిలో ఉండి గెలిచేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.



# సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ లో భారీ చేరికలు

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మరియు బిఆర్ఎస్ నుంచి భారీగా చేరడం జరిగింది. బిజెపి పార్టీలో జిల్లా కార్యదర్శిగా ఉన్నా పిసరి సతీష్ రెడ్డి మరియు అతని అనుచరులు అయిన ఉమ్మెంతాల వెంకటేష్, ఉమ్మెంతాల రమేష్, కటికే హరీష్, కాట్న మనోహర్, మల్కి మానయ్య, తదితరులు మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పిసరి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఎట్ల ఎర్రవల్లి గ్రామం కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది దానికి బిజెపి నుంచి కాంగ్రెస్ లోకి రావడంతో మరింత బలం చేకూరింది ఈ సందర్భంగా రాబోవు స్థానిక సంస్థల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాము. ఈ సందర్భంగా పిసరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... నేను బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు మండల యూత్ అధ్యక్షునిగా పని చేశాను మండలంలోని ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి భారీగా తరలి వస్తారు. అలాగే బిజెపిలో జిల్లా కార్యదర్శిగా పనిచేశాను అందులో నుంచి కూడా చాలామంది కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ లో చేరడానికి ముఖ్య కారణం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న వలన అలాగే ప్రజల అవసరాల నిమిత్తం పరిపాలన కొనసాగుతున్నది అలాగే ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో అందరం కాంగ్రెస్ పార్టీలో



చేరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి సరి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ ఉమ్మెంతాల గోపాల్, వెంకట్ రెడ్డి, గొండ్ల మనోహర్ గౌడ్, గొండ్ల మాణిక్యం గౌడ్, శ్రీనివాస్ గుప్తా, కుమ్మరి శ్రీనివాస్, కాట్న శ్రీనివాస్ అమరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఇస్మాయిల్ ఖాన్, నజీర్ ఖాన్, సర్దార్ ఖాన్, జగన్మోహన్ రెడ్డి బాల్ రెడ్డి, గొండ్ల లచ్చయ్య, పీసరి రవీందర్ రెడ్డి, పిసరి శ్రీనివాస్ రెడ్డి మల్కి ప్రవీణ్, మల్కి నర్సింలు, మల్కి మామయ్య, నక్కలపల్లి నారాయణ, సుదర్శన్ చారి, మల్లేపల్లి రాఘవేందర్ రెడ్డి, మల్లేపల్లి రవీందర్ రెడ్డి, ముత్యాల రెడ్డి, ఇబ్రహీం ఖాన్, అంజయ్య , వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల భూముల్ని లాక్కుంటే ఊరుకోం..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భూమిని నమ్ముకుని బతుకుతున్న రైతుల ప్రమేయం లేకుండా అభివృద్ధి పేరుతో త్రిబుల్ ఆర్ కోసం ప్రభుత్వం బలవంతంగా భూములను గుంజుకోవాలని అనుకోవడం సరికాదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.సోమవారం నవాబ్ పేట్ మండలంలోని చించల్ పేట్,చిట్టిగిద్ద త్రిబుల్ ఆర్ రోడ్డుకు భూమి కోల్పోతున్న రైతులు హెచ్ఎండిఎ కార్యాలయానికి,మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని భూములో పోకుండా మాకు న్యాయం చేయాలని కలిసేందుకు వెళు న్న వారిని నవాబ్ పేట్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నవాబు పెట్ పోలీస్ స్టేషన్ చేరుకొని అరెస్ట్ అయిన రైతులను పరామర్శించి రైతులను అరెస్టు చేయడంపై జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి రైతులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ పాలనలో ప్రజలు ప్రజాప్రతినిధులను కలిసి,తమ బాధలు వివరించుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందన్నారు.రైతుల నిర్బంధాలతో భూసేకరణ చేయడం తగదని చెప్పారు.అధికారాన్ని అడ్డం పెట్టుకొని తప్పులతో జీవోలు జారీ చేసి,రైతులను అక్రమంగా అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నించారు.రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణ అంశంలో రేవంత్ రెడ్డి సొంత అజెండతో ముందుకు వెళ్తున్నారని విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒరిజినల్ అలైన్మెంట్ ప్రకారం, రైతుల పూర్తి అంగీకారంతో మాత్రమే భూ సేకరణ జరపాలి. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో రైతుల హక్కులను కాలరాస్తూ ఇష్టానుసారంగా భూములు లాక్కుంటామంటే సహించేది లేదు.రైతుల చేతులకు బేడీలు వేయడం, ఇది అన్యాయమని రైతుల పక్షాన నిలబడి మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను సైతం అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని ఆరోపణలు చేశారు.ప్రజల పట్ల ఇంత కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ఈ రాక్షస ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పిస్తారని మండి పడ్డారు.

**ఇష్టానుసారం లాక్కుంటే మరో ఉద్యమం..**

**మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి..**

రైతులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారాని తెలుసుకొని వారితో ఫోన్ మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అలైన్మెంట్ మార్పు వల్ల ట్రిపుల్ఆర్ భూసేకరణలో ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.చట్టప్రకారమే భూ సేకరణ జరగాలని,ఇష్టానుసారంగా పేదల భూములను లాక్కుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి, ముఖ్య సలహాదారులు విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ శాంత్ కుమార్, పురుషోత్తం చారి, అరెస్ట్ ఆయన రైతులు పద్మారావు,చాన్ పాషా,సురేందర్,కృష్ణరెడ్డి,ప్రకాశం పంతులు,శ్రీధర్ రావు ,సత్యనారాయణ,మల్లికార్జున్ ,నర్సింలు,రవి,పాండు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా గాయకుడు గోవిందుకు సాహితీ సంస్థల ప్రతినిధుల బృందం పరామర్శ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని టిఆర్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ జానపద కళాకారుడు ప్రజా గాయకుడు మోదుగు గోవిందరావును అక్షరాల తోవా నిర్వాహకులు నామా పురుషోత్తం దాసరోజు శ్రీనివాస్ రాసమల్ల ఉపేందర్ వికాస వేదిక సాహితీ సంస్థ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కవి రచయిత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ లు పరామర్శించారు.ఇటీవల రెండు సాహితీ కార్యక్రమాలలో పాల్గొని అదే రోజు రాత్రి ఖమ్మం నుండి తన సొంత ఊరు పాలడుగు వెళుతున్నప్పుడు వైరా రహదారి పల్లిపాడు మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవిందు రావు చేతికి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. తలకు హెల్మెట్ ఉండడంతో తలకు ఎలాంటి గాయాలు కాలేదు.తీవ్ర గాయాలతో ఉన్న మోదుగు గోవిందును 108లో హుటాహుటిన ఖమ్మంలోని హాస్పిటల్ కి తీసుకెళ్లగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. నిరుపేద కళాకారుడు మోదుగు గోవిందరావుకు ఆర్థికంగా దాతలు ఆదుకొని సహకరించాలని కోరారు.

## సీవీ ఆనంద్ కి శుభాకాంక్షలు తెలిపిన- డాక్టర్ శివప్రసాద్



**హైదరాబాద్, అక్టోబర్ 06(క్రైమ్ మిర్రర్):** నూతనంగా నియమించబడిన హోంశాఖ ముఖ్య కార్యదర్శి సీవీ ఆనంద్ ను సెక్రటేరియేట్ లో తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సహస్ర ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమలపై వివరించారు. హోమియో వ్యాధి నివారణ ఔషాదలు అందించారు.

## మూసాపేట్ పటేల్ నగర్ లో యువకుడి ఆత్మహత్య



**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** ఓ యువకుడు ఫ్యాన్ రాడ్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమలేష్ (28) మహారాష్ట్ర గోంగులవాడి గ్రామం నుంచి బ్రతుకుతెరువు కోసం గత మూడు నెలల క్రితం కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట పటేల్ నగర్ లో నివాసము ఉంటూ సెంట్రింగ్ పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు. కాగా తన గదిలో సీలింగ్ రాడ్ కు తన రెండు ప్యాంట్ లతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సెంట్రింగ్ మేస్త్రి కమలిష్ తండ్రికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో తన సొంతూరు నుంచి మూసాపేటకు వచ్చి చూడగా తన కొడుకు చనిపోయి ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కూకట్ పల్లి పోలీస్ లు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిం
- మెరుగైన వనరుల ఏర్పాటుతో భావితరాలకు నాణ్యమైన విద్య
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఐకాన్ గా నిలువాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని తన చాంబర్ నందు జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల పై సోమవారం టిజిఇడబ్ల్యూఐడిసి సిఇ షఫీమియా తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. భవనాల నిర్మాణ పురోగతి పనుల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా స్కూల్ సముదాయానికి చేరుకునే అప్రోచ్ రోడ్ల పనులు తాగునీటి వసతి పార్కింగ్ విద్యుదీకరణ సబ్ స్టేషన్ ఏర్పాటు టాయిలెట్లు క్రీడా ప్రాంగణం పైపులైన్ సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు అంతర్గత రోడ్లు వసతి గృహాలు 3000 మంది విద్యార్థులు స్టాఫ్ కు సరిపడ వసతుల కల్పనకు నాణ్యతతో యుద్ధప్రతిపాదన పనులు కొనసాగిస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.అధికారులు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా ఇంటిగ్రేటేడ్ పాఠశాలలో చదివే విద్యార్థులను తీర్చిదిద్దబడతారని తెలిపారు.పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో ప్రయోజనం చేకూర్చే వరప్రదాయినిగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిలుస్తాయిని అన్నారు. ఈ సమీక్ష లో పీఆర్ ఎస్ఇ జి వెంకటరెడ్డి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ శ్రీనివాస్ మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత వాణి శ్రీ విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కిలోల గంజాయి పట్టివేత

- పోలీసుల అదుపులో నిందితులు
- పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి



**పెబ్బేరు అక్టోబర్ 06 క్రైమ్ మిర్రర్:** హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళుతున్న ఓ ప్రైవేటు బస్సులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పెబ్బేరు పోలీసులు పట్టుకున్నారు. అజ్ఞాత వ్యక్తుల సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి సోమవారం పోలీస్ సిబ్బందితో ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. పెబ్బేరు బస్టాండులో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని పట్టుకొని విచారించగా అతని దగ్గర ఉన్న బ్యాగులో 2లక్షల విలువైన 4కిలోలకు పైగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే బెంగళూరుకు చెందిన మల్లేష్(25) అతని స్నేహితులైన దిలీప్ కాళీ ఇద్దరు కలిసి మోహన్ మరియు అర్జున అనే వ్యక్తుల దగ్గర ఒరిస్సాలో గంజాయిని కొని వారు బెంగుళూరు తీసుకెళ్లి కస్టమర్లకు ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నామని పోలీసుల విచారణలో తెలిపారు. దిలీప్ అనే వ్యక్తి మధ్యలోనే దిగి పని ఉందని వెళ్ళినట్టు తెలిపారు. పట్టుబడిన గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం

- ముఖ్య అతిథి గా ఎం. శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి లోని ప్రశాంత్ నగర్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎం. శ్రీధర్ రెడ్డి అందరికి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తగా నన్నపనేని రాజేశేఖర్ హాజరై విజయదశమి పండుగ అధర్మంపై ధర్మం విజయం సంపాదించిన రోజు అని తెలిపారు. ఈ మేరకు 1925 లో ప్రారంభమైన ఆర్.ఎస్.ఎస్ అనేక అవరోధాలు ఎదుర్కొని ఎన్నో విజయాలను సాధించి 2025 లో శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటుంది. వ్యక్తి నిర్మాణమే సమాజ శ్రేయస్సుకి కారణమవుతుందని వారు తెలియజేశారు. ఆర్.ఎస్.ఎస్ ని స్థాపించిన డాక్టర్ జి హిందూ ఐక్యత వలన మాత్రమే మన భారతదేశం విశ్వ గురువుగా నిలబడుతుందని వారు తెలిపారు. శతజయంతి సందర్భంగా పంచ పరివర్తన పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రభోధన్, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ స్వలంభణ, అనే అంశాలను పాటించాలని తద్వారా సమాజంలో మార్పు జరుగుతుందని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది స్వయం సేవకులు గణవేష్ తో ప్రశాంత్ నగర్ పురవీధుల్లో పద సంచలనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మననియా చింతపట్ల కొండలరావు, ఇతర స్వయంసేవక బంధువులు పాల్గొన్నారు.





# మాదిగలకు మంత్రి పొన్నం బహిరంగ క్షమాపణ చెప్పాలి.

- మాదిగల ఆత్మగౌరవాన్ని, దెబ్బతీసిన పొన్నం ప్రభాకర్.
- మంత్రి అడ్లూరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం
- మంత్రి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మార్పీఎస్ నేతలు

**(క్రైమ్ మిర్రర్)జగిత్యాల జిల్లా బ్యూరో:** మాదిగల ఆత్మగౌరాయాన్ని దెబ్బతీసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన వాక్యాలు సరికాదని యావత్ మాదిగ జాతిని కించ పరిచల మాట్లాడిన పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపన చెప్పాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైదరాబాద్ లోని "జూబ్లీహిల్స్" లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24, గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మాదిగలకు, డబ్బులు,పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారం దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, దయ్యాల హనుమంతు, కోల్లూరు సురేందర్, న్యాతరి రమేష్, రమేష్, గంగాధర మధుకర్, చలిగంటి శ్రీధర్, గంగాధర సునీల్, న్యాతరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించాలి

- మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్

**గండిపేట(క్రైం మిర్రర్):** తమ ఇంట్లోని చెత్తను ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించడం ప్రజల బాధ్యత అని మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో జీపీవీ ప్రోగ్రాం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ పాయింట్‌ను శుభ్రం చేయించి కార్మికుల చేత ముగ్గులు వేయించారు. చెత్త వేయవద్దు అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నవీన్, రిసోర్స్ పర్సన్ ఆర్ పి. హేమలత, జీహెచ్ఎంసీ శానిటేషన్ సూపర్‌వైజర్ జైప్రకాష్, శంకర్, యాదమ్మ, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రాన్స్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ, దసరా ఉత్సవాలు

- తెలుగు పండుగలను విదేశాల్లో నిర్వహించడం హర్షణీయం
- రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** తెలుగు పండుగలను విదేశాల్లో నిర్వహించడం అభినందనీయమని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. ఫ్రాన్స్ దేశంలో లియోనా నగరంలో తెలుగు సంఘం కమిటీ యువకులు, మధుసూదన్ రావు మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా, బతకమ్మ కార్యక్రమానికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ విదేశాలలోను ఎంతో అంగరంగ వైభవంగా మన తెలుగు పండుగలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మధుసూదన్ రావు మిత్రబృందం బతుకమ్మ పాటలు, ఆటలు, డాన్సులు సూపర్ లను ఆకట్టుకున్నాయని అన్నారు అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సోదరిమణులకు, కమిటీ సభ్యులకు, భక్తులకు పేరుపేరునా అధ్యక్షులు పురేందర్ రెడ్డి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విదేశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన దేశం పేరు ప్రఖ్యాంతులు రావాలని ఆశిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.





# మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్

**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీల పేరుతో బాకీ పడ్డ మొత్తాన్ని తక్షణం చెల్లించాలని అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా లోని ప్రజా పర్తినిధులతో పాటు పార్టీ అధ్యక్షుడు, ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డ్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వివిధ హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను నెరవేర్చకుండా ప్రజలకు లక్షలాది రూపాయలను బాకీపడ్డారని అవన్నీ చెల్లించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతు బంధు మొదలుకొని మహిళలకు, యువతులకు, వృద్ధులకు




ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తానని ప్రశ్నించారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్


**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** పార్టీలో ఎవరికైనా పదవులు అలంకారం కాదని పార్టీ పటిష్టతకు శక్తిమేర కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఓట్ చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి ఇంటి నుంచి దీనిపై సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం రమేష్ బ్లాక్, డివిజన్ అధ్యక్షులతో పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోత్సహించేపట్టిన ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్త పైన ఉందన్నారు.వీటిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఓట్ చోర్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని అదేవిధంగా ప్రతి ఇంటి నుంచి సంతకం సేకరణ జరగాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని సీట్ ఎవరికి వచ్చిన అభ్యర్థి విజయానికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, మేకల రమేష్, సతీష్ గౌడ్, మొయిజుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇందారెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడుయాదవ్, ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, కోశాధికారి శాంతికుమార్, మహిళా అధ్యక్షురాలు శాంతినాయక్, మాజీ



ఉపసర్పంచ్ బండ్లగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు ఉదయ్‌గౌడ్, మహేష్, 18వ డివిజన్ అధ్యక్షులు చంద్రశేఖర్, శ్యాముల్, పెంటయ్య, గోవర్ధన్‌రెడ్డి, పాండు, రాజ్‌కుమార్, నర్సింహ్మా, కీర్తికాంత్, యుగంధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిస్టర్ ఇండియా విజేతను సన్మానించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** మిస్టర్ ఇండియా 2025 టైటిల్ విన్నర్‌గా నిలిచిన తెలంగాణ యువకుడు రాకేష్ ఆర్నెను సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. గ్రామీణ నేపథ్యం నుంచి జాతీయ స్థాయికి, ఇప్పుడు ప్రేరణాత్మక ప్రయాణం సాగించడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువకుడు రాకేష్ ఆర్నె మిస్టర్ ఇండియా 2025 టైటిల్‌ను గెలుచుకోని రాష్ట్రానికి గర్వకారణమయ్యాడన్నారు. ఈ ప్రతిష్టాత్మక టైటిల్ ఫినాలే గోవాలోని గోల్డెన్ క్రౌన్ రిసార్ట్‌లో ఇటీవల ఘనంగా నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న పోటీదారుల మధ్య రాకేష్ అద్భుత ప్రతిభతో రాణించి విజేతగా నిలిచారన్నారు. బాబుల్‌రెడ్డినగర్‌లో నివాసించే రాకేష్ మహబూబ్‌నగర్ జిల్లా నవపేట మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబ యువకుడని తన కఠోర శ్రమ, ఫిట్‌నెస్ సాధన, సామాజిక సేవ పట్ల ఉన్న కట్టుబాటుతో ఈ విజయాన్ని సాధించాడని ఆయన తెలిపారు. ఆత్మవిశ్వాసం అనేక మందిలో ప్రేరణ కలిగించిందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆయన యువతలో



సానుకూల ఆలోచన, మానసిక ధైర్యం, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రోత్సహించారన్నారు. రక్షా గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. 34 సార్లు స్వయంగా రక్తదానం, 47 మంది బాల కార్మికుల రక్షణ, 77 మంది వృద్ధులకు ఆశ్రయం, అనాధలు, అంధులు, వికలాంగులకోసం ఉచిత వైద్య శిభిరాలు, పర్యావరణ, అవగాహన కార్యక్రమాలు, ఎస్‌డీజీస్ ప్రచారం, అలాగే రాకేష్ మలేషియాలో జరిగిన మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ వేదికపై గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రేమ్‌గౌడ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, గట్టయ్య, మల్లేష్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా క్రికెట్ లీగ్ చాంపియన్‌గా క్లియో జట్టు

**సూర్యాపేట చేతన్ అకాడమీపై 16 పరుగుల తేడాతో గెలుపు**

**మిర్యాలగూడ, అక్టోబర్ 6 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని క్లియో స్పోర్ట్స్ గ్రౌండ్‌లో వారం రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన దసరా క్రికెట్ లీగ్ 2025 టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఫైనల్ పోరులో సూర్యాపేటకు చెందిన చేతన్ క్రికెట్ అకాడమీ జట్టుపై క్లియో జట్టు 16 పరుగుల తేడాతో విజయం సాధించి చాంపియన్‌గా నిలిచింది.అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ సమన్వయంతో క్లియో జట్టు విజయం సాధించిందని టోర్నమెంట్ నిర్వాహకుడు కోచ్ కావలి వెంకన్న తెలిపారు. ఈ లీగ్ యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ధీరజ్ రామస్వామి, బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా మంజునాథ్,




బెస్ట్ బౌలర్‌గా ఈశ్వర్, బెస్ట్ ఫీల్డర్‌గా సాధిక్ పాషా ఎంపికయ్యారు. ఫైనల్ పోరులో మెరుపులు మెరిపించిన దోలా కృష్ణ "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్"గా నిలిచాడు.విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు,సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు రామకృష్ణ, రాజు, అనుదీప్, మస్తాన్ తో పాటు అతిథులుగా సాయి కృష్ణ, జవహర్ లాల్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9వ తేదీ నుంచి ఎస్‌జీఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్స్, సెలక్షన్స్

**గండిపేట(క్రైం మిర్రర్):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 96వ రాజేంద్రనగర్ మండల స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్ ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు జోనల్ ఇంచార్జీ గాంగ్యానాయక్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన కబడ్డీ, వాలీబాల్, 11వ తేదీన ఖో%-%ఖో మండల స్థాయి టోర్నమెంట్స్, సెలక్షన్స్ జెడిపిహెచ్ఎస్ శివరాంపల్లి పాఠశాలలో ఉదయం 9 గంటలకు జరుగుతాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌ను మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్, శివరాంపల్లి హెచ్ఎం భూక్య శ్రీనునాయక్‌లు ప్రారంభిస్తారన్నారు. అండర్%-%14లో పాల్గొనాలి అంటే 01%-01-%2012లోపు జన్మించి ఉండాలని, అండర్%-%17 పోటీలలో పాల్గొనాలి అంటే 01%-01-%2009లోపు జన్మించి ఉండాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. బోనోఫైడ్, ఆధార్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పీడీలు జ్యోతి, బాలస్వామిరెడ్డి, వివిధ పాఠశాలల పీడీలు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9880499993లో సంప్రదించాలని కోరారు.

## వర్సిటీలో పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల గడువు పొడిగింపు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న పీజీ(రెగ్యూలర్, ప్రత్యేక కోటా), పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ధరఖాస్తులు దాఖలు చేసుకునే గడువుని పొడిగించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్.విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ధరఖాస్తులని ఆన్‌లైన్‌లో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దాఖలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 11వ తేదీ వరకూ ధరఖాస్తు రుసుములు చెల్లించవచ్చని వివరించారు. అభ్యర్థుల వినతి మేరకు ఈ నెల 6వ తేదీ వరకూ ఉన్న ధరఖాస్తులు దాఖలు చేసుకునే గడువుని ఈ నెల 12వ తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు తెలిపారు. కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## అమ్మవారి వెండి కలశం రూ.1.35 లక్షలకు దక్కించుకున్న యంజాల మహేష్‌రాజ్‌మాధవి దంపతులు



**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురం పరిధిలోని శ్రీశ్రీశ్రీ శివ మార్కండేయ సీతారామాంజనేయ దేవాలయ ప్రాంగణంలో పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 17వ శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఘనంగా పూజలు అందుకున్న 15 తులాల వెండి కలశం వేలం పాటలో యంజాల మహేష్‌రాజ్‌మాధవి దంపతులు 1.35 లక్షలకు దక్కించుకున్నారు. వరుసగా 12వ సారి వారు దక్కించుకోవడంతో నిర్వహకులు వారిని ఘనంగా సన్మానించారు.

## దుర్గామాత అమ్మవారి పట్టుచీర, ముక్కుపుడలకు వేలం

**వేలు పలికిన ధరలు**

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ శ్రీ శివ మార్కండేయ సీతారామాంజనేయ దేవాలయం ప్రాంగణంలో పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో 17వ శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవలు నిర్వహించారు. అమ్మవారి ముక్కుపుడకను గుంటి సంతోష్‌స్వప్న దంపతులు రూ.41 వేలకు దక్కించుకున్నారు. అమ్మవారి పట్టుచీరను బొల్లా వెంకటేష్‌రాథిక దంపతులు రూ.81 వేలకు దక్కించుకున్నారు. అమ్మవారి మరో ముక్కుపుడకను వెంకటేశంనర్సింహ్మాస్వప్న దంపతులు రూ.51 వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు వారిని ఘనంగా సన్మానించారు.



# పోలీసుల వైఖరి కి నిరసనగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సంపూర్ణ బంద్

**ఆసిఫాబాద్ క్రైమ్ మిర్రర్** విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలోపోలీసుల వైఖరి కి నిరసనగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సంపూర్ణ బంద్  నిర్వహించడం జరిగింది పోలీస్లు విధిస్తున్న ఆంక్షలు నిరసనగా సోమవారం జిల్లా కేంద్రం లో అఖిలపక్షం,పలు సంఘాల పిలుపుమేరకు వ్యాపార సంస్థలు బందులో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన వినాయక నిమజ్జన వేడుకలు,బతుకమ్మ సంబరాలు,దుర్గ,శారద మాత నిమజ్జన వేడుకల్లో పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని పలువురు మండిపడుతున్నారు.దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో పోలీసులు అత్యుత్సాహాన్ని చూపెట్టడంతోపాటు మహిళల పట్ల అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.దీంతోపాటు పలువురుపై కేసు నమోదు చేయడంతో పాటు ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన డీజే లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు పెట్టడంతో రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు



మండిపడుతున్నారు. పండుగల పై పోలీసులు ఆంక్షల విధింపును విరమించుకోవాలని డిమాండ్ చేస్తు ఆసిఫాబాద్ పట్టణలో బందులో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలిపారు.

# ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ను కలిసిన  సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**మంచిర్యాల ,6,అక్టోబర్ క్రైమ్ మిర్రర్**ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఎస్. నాగలక్ష్మి, ఐఎఎస్ ను సోమవారం సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్  బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ విజయవాడలోని విద్యుత్ సౌధా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై సమావేశమయ్యారు. ఈ సమావేశంలో శ్రీమతి నాగలక్ష్మి , సింగరేణి సంస్థతో ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ (ఎఫ్ఎస్ఏ ) కుదుర్చుకోవాలనే ఆసక్తి వ్యక్తం చేశారు. తమిళనాడు జెన్కో ఇప్పటికే 4.8 ఎం టి పి ఏ  ఒప్పందం ను కుదుర్చుకున్న తర్వాత మిగిలిన ఎండ్ యూజర్ మాండేట్‌లో భాగంగా, నైనీ కోల్ బ్లాక్ నుండి విటిపిఎస్ , కొండపల్లి విద్యుత్ కేంద్రాల కోసం రైల్ %-%సి %-%రైల్  మార్గం ద్వారా ఎక్స్-మైన్ లిఫ్టింగ్ విధానంలో బొగ్గు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే, సింగరేణి సంస్థకు బకాయిలుగా ఉన్న 2000 కోట్ల చెల్లింపులను త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదనంగా ఆర్ టి పి పి



, ముడనూరు మరియు విటిపిఎస్ , కొండపల్లి విద్యుత్ కేంద్రాలకు రోజుకు 4 రేకులు జి -9 గ్రేడ్ బొగ్గు సరఫరా చేయాలని ఆమె ను కోరారు.

# ఎస్పీ, చేతుల మీదుగా పోలీస్ సిబ్బందికి రేయిన్ కోట్స్ పంపిణీ




**ఆసిఫాబాద్ జిల్లా ఫొటో జర్నలిస్ట్  క్రైమ్ మిర్రర్**ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ  కాంతిలాల్ పాటిల్, ఐపీఎస్  పోలీస్ సిబ్బందికి మరియు హొంగార్డ్స్ సిబ్బంది శ్రేయస్సు కొరకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ కు ఉలెన్ జాకెట్లు, టీ-షర్టు, హొంగార్డ్స్ సిబ్బందికి రేయిన్ కోట్స్ అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వాతావరణ మార్పులు, శ్రమతో కూడిన విధులు, ఎప్పటికప్పుడు బయట పర్యటనల్లో ఉండే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన వస్తువులను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) పెద్దన్న  స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ పాల్గొన్నారు

# ఘణంగా పువ్వుల బతుకమ్మ పండుగ

**కన్నుల పండుగగాఆదిలాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో బతు కమ్మ సంబురాలు**

**కుటుంబ సమేతంగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్క్రైమ్ మిర్రర్**తెలంగాణ సంస్కృతి ఉట్టి ప డేలా బతుకమ్మ వేడుకలను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ కుటుంబ సమేతంగా, ఉట్నూర్ అదనపు ఎస్పి కాజ ల్ సింగ్ ఐపీఎస్, పోలీసు అధి కారులు సిబ్బంది, హొమ్ గా ర్డ్ సిబ్బంది, వివిధ పోలీస్ వింగ్స్ లో పని చేసే మహిళా పోలీసులు,బతుకమ్మ పండుగ సంబరాలల్లో ఉత్సాహంగా పా ల్గొన్నారు. జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలి సి బతుకమ్మ సంబరాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తో కలిసి బతుకమ్మ సంబు రాలలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ పోలీసు వారి కుటుంబ స భ్యులతో బతుకమ్మ ఆడడం ఇంత మంది కుటుంబ సభ్యుల ను కలిసినందుకు వారితో బ తుకమ్మ సంబరాల్లో పాల్గొన్నం దుకు ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ సంస్కృ తికి అద్దం పట్టే బతుకమ్మ వే డుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రా చుర్యం పొందటం గొప్ప విష యమని తెలిపారు.పువ్వుల పండుగ తెలంగాణ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం ఆనందకరమని తెలిపారు. జిల్లాలోని పోలీసు స్టేషన్ ల కార్యాలయాల సిబ్బంది బతు కమ్మలను అందంగా అలంక రించి తీసుకురావడం జరి గింది. అత్యంత సుందరంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులను ప్రచారం చేసి జిల్లా ఎస్పీ ప్రోత్సహించారు. బతుకమ్మలను పేర్చి ఆడు తూ ఐక్యత, ప్రేమను కలిపి రం గరిస్తూ మానవహారం ఏర్పరి చి పాటలు పాడడం జరిగింది. పాల్గొన్న మహిళలందరికీ బ హుమతులను ప్రధానం చేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్రా వు, డిఎస్పీలు, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ముఖ్యం గా మహిళ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి ని కలిసిన మాజీ ఎంపీసోయం

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ క్రైమ్ మిర్రర్**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణ రావు ను హైదరాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సే వా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు కలిశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్ని కల పై చర్చించారు. ఉమ్మడి ఆదిలాబాద్ వ్యాప్తంగా ఉన్న  ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవా లని మంత్రి జూపెల్లి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకు లకు సూచించారు. ప్రతి కార్య కర్తల సైనికుల్లా పని చేసి పార్టీ గెలుపుకు కృషి చెయ్యాలన్నా రు. మాజీ ఎంపీ సోయం బా పూరావు వెంట వెంట మాజీ ఎమ్మెల్లే లు ఆత్రం సక్కు, రాథో డ్ బాపూరావు, పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, ఆసిఫాబాద్ ఇంచార్జ్ శ్యామ్ నాయక్, ఆదిలాబాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

